31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 30 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

## బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 29 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా 2లో

## గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి

◆గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక కుంటు పడ్డ అభివృద్ధి

◆నలుగురు కలిసినచోట స్థానిక సంస్థల ముచ్చటే ముచ్చట



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 29 :** స్థానిక సంస్థల రిజర్వేషన్లు తేదీలు వెలువడటంతో గ్రామాల్లో ఒకేసారి రాజకీయ వేడి మొదలైంది.చాలా రోజులుగా స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించక రేపు మాకు అంటూ వాయిదాలు పడడంతో ఆశావాహుల కు నిరాశ ఎదురయ్యాయి. ప్రస్తుతం జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచులు వార్డు సభ్యుల ఎన్నికల రిజర్వేషన్లతో పాటు నోటిఫికేషన్ ఇవ్వడంతో గ్రామాల్లో పోటీ చేసేందుకు ఉ విల్లు ఊడుతున్నారు. చాలా రోజులుగా ఆశాబాహులుగా ఉన్న వారికి ఈ ఎన్నికల్లో రిజర్వేషన్లు వెలువడ్డ తర్వాత వారికి అనుకూలంగా రాకపోవడంతో వారి నోట్లో ఎలుక్కాయ పడ్డట్టు అయింది. ఏదో ఒక రిజర్వేషన్ అది అనుకుంటే మరొకటి రావడంతో గ్రామాల్లో ఈ విషయంపై చర్చ నీ అంశంగా మారాయి. ఈ ప్రక్రియ అక్టోబర్ 9న నామినేషన్ల పర్వంతో ప్రారంభమై 27వ తేదీన ఎంపీటీసీ జడ్పిటిసి ప్రక్రియ ముగియనున్నాయి. అలాగే సర్పంచ్ ఫేస్ వన్ అక్టోబర్ 17 ఫేస్ నామినేషన్లు 31న పోలింగ్ ఫేస్ టు 21వ తేదీ నామినేషన్లు ప్రారంభమై నాలుగో తేదీ పోలింగ్ ఫలితాలు ఫేస్ త్రి 25 నామినేషన్లు ఆరో తేదీన పోలింగ్ మరియు ఫలితాలు వెలబడనున్నాయి. దీంతోపాటు నవంబర్ 11న ఎంపీటీసీ జెడ్పిటిసి 2లో

## స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

◆వివరాలు వెల్లడించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెసెప్టెంబర్ 29 :** ఎంపీటీసీ, జడ్పిటిసి గ్రామ పంచాయతీ ఎన్నికలకు సోమవారం షెడ్యూల్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్సీఈ) రాణి కుముదిని వెల్లడించారు. ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు అక్టోబర్ 23న తొలి విడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదే రోజు గ్రామపంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 17న ఎంపీటీసీ జడ్పిటిసి ఓట్ల లెక్కింపు, జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సోమవారం నుండి మోడ్ అఫ్ నోటిఫికేషన్ అమలులో ఉన్నందున పోస్టర్స్, వాల్ రైటింగ్స్, బ్యానర్లు తొలగింపునకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సోమవారం నుండి ఎటువంటి సమావేశాలు నిర్వహించాలన్న తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు ప్రత్యేకంగా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, జెడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి, డిసివో మదన్ మోహన్ పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ వృత్తికే..వ్యక్తిత్వానికి కాదు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 29 :** ఉద్యోగ విరమణ వృత్తికే...వ్యక్తిత్వానికి కాదని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పోలీస్ శాఖలో 41 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఏఎస్ఐ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఏ.ఎస్.ఐ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందాన్నారు. పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. అనంతరం పదవి విరమణ పొందిన ఏఎస్ఐ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పి వెంకట రమణ, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్.ఐ కిరణ్ కుమార్, ఎస్సైలు సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను
# పకడ్బందీగా నిర్వహించాలి

◆అధికారుల పాత్ర కీలకం పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు

◆కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 29 :** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి..అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని ఎన్నికల షెడ్యూల్ వివరాలను ప్రకటించడంతో కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీవోలు,వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ.. రెండు విడతల్లో గ్రామపంచాయతీ (సర్పంచ్ వార్డు సభ్యులు)ఎన్నికలు మొత్తం ఐదు విడతల్లో నిర్వహించనున్నారు.అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై నవంబర్ 11 వరకు పూర్తి కానుందని వివరించారు.ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో జిల్లాలో తక్షణం 2లో

## పక్షవాత బాధితుడికి దాతల సాయం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 29 :** గత కొన్ని నెలల నుండి పక్షవాతంతో బాధపడుతూ వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న ఒక బాధితుడికిదాతల రూ. 1.23 లక్షలు సాయం అందించి అండగా నిలిచారు. ధర్మపురి పట్టణానికి చెందిన సంకు రాజశేఖర్ బీడీ కంపెనీలో పనిచేస్తుండగా సొంత ఇల్లు లేకపోవడంతో భార్యతో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నాడు. మూడేళ్ల క్రితం అప్పులు చేసి కూతురు పెళ్లి చేయగా, ఇటీవల పక్షవాతం సోకడంతో ఇంటికే పరిమితమయ్యాడు. ఇంటి అద్దె, కుటుంబ అవసరాల ఖర్చులు భారంగా మారాయి. వీరి దీనస్థితి పట్ల ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి ఈనెల 4న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి సాయం అందించాలని కోరాడు. దాతలు స్పందించి బాధితుడి భార్య సంకు భూలక్ష్మి బ్యాంకు ఖాతాకు రూ. 1.23 లక్షలు విరాళాలు అందించారు. వాటి నుండి ఇంటి అద్దె, వైద్య ఖర్చులకోసం కొంత మొత్తాన్ని ఎస్బిఐ మేనేజర్ దిలీప్ చేతుల మీదుగా పంపిణీ చేయించారు. మిగతా విరాళాలు భూలక్ష్మి బ్యాంకు ఖాతాలో నిల్వ ఉంచినట్టు రమేష్ తెలిపారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 29 :** కమాన్‌పూర్ మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు గుండారం ,జూలపల్లి, పెంచికలపేట, రొంపి కుంట, నాగారం ,రాజాపూర్, పేరా పల్లి, తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఉదయం నుండే రామగిరి కిల గౌరీ గుండం ప్రాంతం నుండి తంగేడుపూలు,అలాగే మార్కెట్లో సీతమ్మ జడల పూలు తీసుకువచ్చి బతుకమ్మలను అలంకారంగా పేర్చారు. తమ తమ ఇండ్లనుండి బతుకమ్మలను తీసుకువచ్చి గ్రామ చావడిలో ఎర్రమట్టితో అలికి బతుకమ్మలను పెట్టి పూజలు నిర్వహించి తెలంగాణ యాసలో పాటలు పాడారు.అనంతరం ఆయా గ్రామాల్లోని చెరువుల్లో కుంటల్లో నిమజ్జనం చేశారు.ఈ వేడుకల్లో మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి

**మొదటి పేజీ తరువాయి...** కౌంటింగ్ జరగనున్నాయి. చాలా రోజుల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు తేదీ వెలువడటంతో గ్రామాల్లో ఇప్పటికే ఓటర్లను ఆకర్షించేందుకు విందులు వినోదాలకు సిద్ధమవుచున్నారు. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి ధన బలం వైపే ఓటర్లు మొగ్గు చూపే సూచనలు కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక సంస్థల చర్చ కొనసాగుతున్నాయి. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ వారు ఎలాగైనా గెలిచి తీరాలని నాయకులు సమావేశాలు నిర్వహించుకోవడం జరుగుతుంది. అలాగే ప్రత్యర్థి బి ఆర్ ఎస్ బిజెపి పార్టీల సైతం స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని పలుకుబడి మరియు గెలిచే అభ్యర్థుల కోసం పార్టీలు అన్వేషిస్తున్నాయి. కమాన్ పూర్ మండలంలో గత ఎంపిటిసి ఎన్నికల్లో ఏడు స్థానాల్లో ఆరు స్థానాలు బి ఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకోగా ఒక జూలపల్లి స్థానం మాత్రం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోంది. దీంతో ఎంపీపీ స్థానాన్ని బి ఆర్ ఎస్ గెల్చుకుంది. అలాగే జడ్పిటిసిగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇక్కడినుండే గెలుపొంది జడ్పీ చైర్మన్ అయ్యారు.ఈ ఎన్నికల్లో ఎవరు గెలిచి తీరుతారో చూడాల్సి ఉంది. స్థానిక సంస్థల్లో కుర్చీలు ఎవరివశమైతాయో వేచి చూడాల్సిందే.

## సరూర్‌నగర్‌లో బతుకమ్మ సంబరం

### -ప్రపంచం గుర్తించిన తెలంగాణ ఉత్సవం

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**

హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియం చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బతుకమ్మ సంబరాలకు సాక్ష్యమైంది. తెలంగాణ సాంస్కృతిక ఆత్మగా నిలిచిన ఈ పూల పండుగ ఈసారి ప్రపంచ వేదికపై కొత్త పుట రాసుకుంది. 66 అడుగుల ఎత్తు, 21 అడుగుల వెడల్పు, సుమారు 7 టన్నుల బరువుతో అద్భుతంగా నిర్మించిన బతుకమ్మ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి , ఎమ్మెల్యే మల్రెడ్డి వంటి ప్రముఖుల సాక్షిగా జరిగిన ఈ మహోత్సవం రాష్ట్ర గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. బంతి, గన్నేరు, గులాబీ, చామంతి వంటి పూలతో నిర్మించిన ఈ మహా బతుకమ్మ పూల పరిమళాలతో, రంగుల రాశులతో కనువిందు చేసింది. 1300లకు పైగా మహిళలు సమిష్టిగా పాల్గొని బతుకమ్మను స్త్రీ శక్తికి ప్రతీకగా నిలిపారు. అంకితభావం, సమన్వయం, శ్రమతో నిర్మించిన ఈ అద్భుత కృతికి గిన్నీస్ సంస్థ ప్రతినిధులు ప్రత్యక్ష సాక్షులుగా ఉండి ధృవీకరణ పత్రాన్ని అందజేయడం తెలంగాణ చరిత్రలో బంగారు అక్షరాలతో లిఖించదగిన ఘట్టంగా నిలిచింది.స్టేడియం నిండా సాంప్రదాయ బతుకమ్మ పాటలతో గిన్నెల చప్పుళ్ల తాళంలో ఆడిన ఆటలు ఆ క్షణాలను మరపు రానివిగా మార్చాయి. ఆ రసరమ్య వాతావరణం ప్రేక్షకుల మనసులను పరవశింప జేసింది. పూలతో నిండిన ఆ విశిష్ట దృశ్యం తెలంగాణ సంప్రదాయ సౌందర్యాన్ని విశ్వవ్యాప్తంగా చాటింది.బతుకమ్మ పండుగ కేవలం పూల ఆట మాత్రమే కాదు, స్త్రీ శక్తి, ఐక్యత, భక్తి, ఆచార సంప్రదాయాల సమ్మేళనం. వనమూలికలు, పూలతో స్త్రీలు దేవిని ఆరాధించడం వెనుక లోతైన సాంస్కృతిక ఆధారం ఉంది. దసరా సమయాన ఆడే ఈ పూల పండుగలో ప్రకృతికి పూజ, భూదేవికి కృతజ్ఞత, స్త్రీశక్తికి గౌరవం వ్యక్తమవుతాయి. తెలంగాణ సమాజంలో



బతుకమ్మ పండుగ పల్లెలు, ఊర్లు, పట్టణాలు అన్న తేడా లేకుండా ప్రతి ఇంటిని కలుపుతుంది.చరిత్రాత్మకంగా చూస్తే బతుకమ్మ పండుగ ఉద్భవం వనమూలికల వినియోగానికి, గ్రామీణ ఆరోగ్య సంప్రదాయాలకు సంబంధించి ఉన్నదని భావిస్తున్నారు. ఈ పూలలో ఎక్కువ శాతం ఔషధ గుణాలు కలిగినవే. స్త్రీలు పూలను సేకరించి, వాటిని అలంకరించి, ఒక సమిష్టి పండుగగా ఆడిపాడటమే కాకుండా కుటుంబ, సమాజ బంధాలను బలపరిచే విధానంగా కూడా ఇది రూపుదిద్దుకుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో బతుకమ్మ ఒక సాంస్కృతిక ఆయుధంగా ఉపయోగ పడింది. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ ఊరూరా, పల్లెలో ఉత్సాహాన్ని నింపింది.ఈసారి ప్రపంచ రికార్డులో స్థానం సంపాదించడం ద్వారా బతుకమ్మ ఉత్సవం ప్రాంతీయ సరిహద్దులను దాటి అంతర్జాతీయ సాంస్కృతిక వారసత్వంలో చోటు సంపాదించింది. 1300ల పైగా మహిళలు ఒకే వేదికపై సమిష్టిగా ఆడిపాడిన ఈ ఘనత వారి ఐక్యతా భావాన్ని, సంప్రదాయ బలాన్ని ప్రతిబింబించింది. గిన్నీస్ వరల్డ్ రికార్డు పత్రం అందుకోవడం తెలంగాణ వారసత్వాన్ని విశ్వ వేదికపై నిలబెట్టింది.66 అడుగుల ఎత్తైన ఈ అద్భుత బతుకమ్మ పూల పరిమళాలతో తెలంగాణ సాంస్కృతిక విశ్వ విహంగంలా ఆకాశాన్ని తాకింది. తరతరాలుగా పల్లెలో, ఊర్లో, పట్టణాల్లో జరుగుతున్న బతుకమ్మ సంప్రదాయానికి ఇప్పుడు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. తెలంగాణ గర్వకారణమైన ఈ పూల పండుగ గిన్నీస్ బుక్‌లో స్థానం సంపాదించడం కేవలం రికార్డు మాత్రమే కాదు, సమాజం మొత్తం సాంస్కృతిక ఐక్యతకు, మహిళా శక్తికి, సంప్రదాయాల అద్భుతతకు ప్రతీకగా నిలిచింది.

## స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి...**ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు

**విధులు సమర్థవంతంగా నిర్వహించాలి..**

ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని.. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే ఎన్నికలకు సంబందించిన శిక్షణ సిబ్బందికి ఇచ్చినట్లు తెలిపారు.సమావేశంలో డీఆర్ఓ బి. వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, డీపీఓ జగదీష్, జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్, కలెక్టరేట్ ఏవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## వడ్డే ఓబన్న సేన అధ్యక్షునిగా ఆలకుంట రాజు





**చురకలు విలేఖరి,మల్లాపూర్ సెప్టెంబర్, 29 :** మండల కేంద్రంలో వడ్డే ఓబన్న సేన అధ్యక్షునిగా ఆలకుంట రాజును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా బోదాసు పాపారావు, గౌరవ అధ్యక్షుడిగా బోధ సాయిలు, క్యాషియర్ గా అలెపు నరేష్, సభ్యులుగా సూర్య నరసయ్య, అల్లెపు మహేష్, సుర పాపయ్య, సుర వెంకటేష్, గండికోట శీను, బోధ శేఖర్, అల్లకుంట రాజ్ కుమార్, బోదాస్ మహేష్, దుర్గయ్య రాజారెడ్డి, చంద్రయ్య, వెంకటేష్, రాజశేఖర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. రాజు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# ఉత్తమ బతుకమ్మలకు ప్రత్యేక బహుమతులు

### -1981 ఎస్ఎస్‌సి మిత్ర బృందం కన్వీనర్ రవీందర్



**చురకలు ప్రతినిధి,ధర్మపురి, అక్టోబర్ 9 :** 1981 ఎస్ ఎస్ సి మిత్ర బృందం ఆధ్వర్యం లో ఉత్తమ బతుకమ్మలకు 100 బహుమతులు ఇస్తున్నామని మిత్ర బృందం కన్వీనర్, ధర్మపురి దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్ తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి అనుసరిస్తున్న ఆచరణ ప్రకారం ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ధర్మపురి మున్సిపల్ పరిధిలోని వాడవాడ నుండి బతుకమ్మలు తీసుకువచ్చే సోదరీ మణులు సద్దుల బతుకమ్మ సందర్భంగా సాంప్రదాయ బద్ధంగా గునుక పూలు, తంగేడు పూలు, కట్ల పూలు, గుమ్మడి పూలు, పట్టుకుచ్చులు, బంతులు, చామంతులతో అందంగా పేర్చుకొని తీసుకొని వచ్చిన వారికి న్యాయ నిర్ణేతల చేత సెలక్షన్ చేసి బహుమతులు ఇవ్వబడుతాయని రవీందర్ తెలిపారు. సంతోషిమాత గుడి వద్ద ప్రతి సంవత్సరం లాగా తమ మిత్ర బృందం ఆధ్వర్యంలో స్వాగత వేదిక ఏర్పాటు చేసి ధర్మపురిలోని సోదరీమణు లందరికీ స్వాగతం పలుకుతూ బహుమతులు ఇవ్వ బడునని, ఈ కార్యక్రమంలో ధర్మపురిలోని పుర ప్రముఖులందరూ వేదిక వద్దకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొంటారన్నారు. మహిళా సోదరీమణులందరూ రాత్రి 11 గంటల లోపు వచ్చే విధంగా ప్రయత్నం చేయగలరని, వేదిక వద్ద చల్లటి నీటి వసతి కూడా ఏర్పాటు చేయడమైనదని రవీందర్ తెలిపారు.

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 :** పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాని ఇబ్రహీంపట్నం ఎస్ఐ జనిల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మండల పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎస్ఐ అనిల్ మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా గ్రామాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కాడీషీటర్లు, సస్పెక్ట్ పేటర్లు ఎలాంటి గోడవలకు పాల్పడిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శక్తి స్వరూపిణి వీణా పాణి

### -మూలా నక్షత్ర యుక్త సరస్వతి పూజ



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

యా కుందేందు తుషార హార ధవళా యా శుభ్ర వస్త్రాన్వితా యా వీణావరదండమండితకరా యా శ్వేత పద్మాసనా యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభిః దేవై సదా పూజితా సామాం పాతు సరస్వతి భగవతీ నిశ్శేష జాడ్యాపహా!! శరన్నవరాత్రి ఉత్సవాలలో తొమ్మిది దినాలలో తొమ్మిది రూపాలలో శక్తి/దేవి ఆరాధన అనాదిగా ఆచరణలో ఉంది. సరస్వతి అన్న పదం కూడా రెండు పదాలనుండి వచ్చింది. సర: అంటే సారము అని, స్వ: అంటే నా/వ్యక్తి యొక్క. అందరిలో ఉండే నేను గురించి పూర్తిగా తెసుకునే శక్తినిచ్చేది కనుక అమ్మ సరస్వతీ దేవి అయ్యింది. చదువుల తల్లి, అక్షరాల అధిదేవత, విద్యాధిదేవత, పుస్తకపాణిని, జ్ఞానప్రదాయిని అయిన శ్రీ సరస్వతి. సరస్వతి ఆద్యంత రహిత శక్తి స్వరూపిణి అని వివిధ స్తోత్రాలలో స్తుతిస్తారు. వేదకాలం నాటి జ్యోతిషం ప్రకారం బుధ గ్రహానికి సరస్వతిని అధిదేవతగా పేర్కొంటారు. అంతే కాదు సృష్టి సమయంలో బ్రహ్మ ఏకాగ్రతకు భంగం కలగకుండా నిరంతరం వీణ వాయిస్తునే ఉంటుంది. సరస్వతీ దేవీని బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా పురాణాలు అభివర్ణించాయి. త్రిశక్తి రూపాల్లో సరస్వతి మూడో శక్తి రూపం. శ్వేత పద్మాన్ని ఆసనంగా అధిష్టించి, వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి, అభయ ముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను దూరం చేస్తుంది. సంగీత సాహిత్యాలకు అధిష్టాన దేవత. బ్రహ్మ సకల సృష్టి కర్త గనుక సరస్వతిని కూడా బ్రహ్మయే సృష్టించాడని, సృష్టి కార్యంలో తనకు తోడుగా ఉండడానికి తన జిహ్వాపై ఆమెను ధరించాడనీ ఒక గాథ. సృష్టి కార్యాన్ని నిర్వహించ డానికి బ్రహ్మకు శక్తి స్వరూపిణిగా సరస్వతిని శ్రీమాతా దేవి ప్రసాదించిందని దేవీ భాగవతం చెబుతున్నది. సరస్వతిని బ్రహ్మకు విష్ణువు ఇచ్చాడని మరొక గాథ.వాక్, బుద్ధి, వివేకం, విద్య, కళలు, విజ్ఞానం – వీటన్నింటికీ అధిదేవతగా సరస్వతిని పూజిస్తారు. ఈ అమ్మవారు అధికంగా భారతి, సరస్వతి, శారద, జగతీ ఖ్యాత, వాగీశ్వరి, కౌమారి, బ్రహ్మచారిణి, బుద్ధి ధాత్రి, వరదాయిని, క్షుద్ర ఘంట, హంస వాహినిగా, వీణా పాణిగా, పుస్తకం మాలా ధారిణిగా చిత్రింప బడుతుంది. సంగీతం, సాహిత్యం, మేధస్సు, ప్రతిభ, స్మృతి, వ్యాఖ్యానం, బోధనాశక్తి, సందేహ నివారణ శక్తి – సరస్వతీ రూపాలే. పరస్పర విరుద్ధంగా కనిపించే వేద పురాణ శాస్త్రాదులను సమన్వయం చేయించే 'సమన్వయ శక్తి' భారతీ దేవి. సరస్వతి వర్ణనలలో తెలుపు రంగుకు చెందిన వస్తువుల ప్రాముఖ్యం అధికం. "శారద నీరదేందు ఘనసార పటీర మరాళ మల్లికా హార తుషార ఫేన రజతాచల కాశఫణీశ కుంద మందార సుధా పయోధి సిత తామర సారస వాహినీ శుభాకారత నొప్పు"నది గా బమ్మెర పోతన తన సరస్వతీ స్తుతిలో తెల్ల వస్తువుల పెద్ద జాబితానే ఉటకించాడు. సరస్వతి ధరించే వీణ పేరు"కచ్ఛపి".వ్యాసుడు, యాజ్ఞవల్క్యుడు, వాల్మీకి లాంటి ఎందరో మహర్షులు ఈ తల్లిని ప్రసన్నం చేసుకుని మహోన్నతమైన కావ్యాలను రచించారు. ఆశ్వయుజ పాడ్యమి నుండి దశమి వరకు మొదటి మూడు రోజులు చెడును దూరం చేసే దుర్గామాతగా, తర్వాత మూడు రోజులు సంపదనిచ్చే లక్ష్మీదేవిగా, చివరి మూడు దినాలు చదువుల తల్లి సరస్వతిని పూజించడం పరంపరాను గతంగా అనుసరిస్తున్న సంప్రదాయం. కేరళ, తమిళనాడు లలో నవరాత్రి చివరి మూడు రోజులలో, మహారాష్ట్ర గోవా, కర్నాటక ప్రాంతాలలో మహా సప్తమి సరస్వతీదేవి ఆవాహనం అష్టమి ప్రధాన పూజ, నవమి ఉత్తర పూజ, విజయ దశమి నాడు విసర్జన చేస్తారు. ప్రధానంగా దేవీ నవ రాత్రులలో మూల నక్షత్రం నాడు పుస్తక రూపిణియైన సరస్వతి విద్యా సంస్థలు, స్వగృహాలలో పూజించడం నేటికీ కొనసాగుతున్నది. పరాశక్తి ధరించిన ఐదు రూపాలలో సరస్వతి ఒకటి. ఆమె కేవలం చదువులకే కాకుండా, సర్వ శక్తి సామర్థ్యాల ప్రసాదినిగా పూజలందు కుంటుంది. రుగ్వేదంలో, దేవీ భాగవతంలో, బ్రహ్మవైవర్త పురాణంలో, పద్మ పురాణంలో సరస్వతి గురించిన గాథలున్నాయి. వాక్కు వివేకం, బుద్ధి, విద్య, కళలు, విజ్ఞానం అన్నింటికి అధిదేవతగా భావించ బడుతుంది.

వేదాలు, కొన్ని పురాణాలలో సరస్వతి నది కూడా ప్రస్తావించ బడింది. హిందుమత ప్రభావితమైన బౌద్ధమతంలో కొన్ని చోట్ల మంజుశ్రీ, మహా సరస్వతి, చర సరస్వతి, ఆర్య వజ్ర సరస్వతి, వజ్ర వీణా సరస్వతి వంటి నామాలతో ఆరాధన జరిగింది. జైనులు శృత దేవతగా, షోడశ విద్యా దేవతలకు అధికారిణిగా ఆరాధించగా, భోజ మహారాజు శ్రీ మత్ భోజ నరేంద్ర చంద్ర నగరీ విద్యాధరీ" అని వాగ్దేవిని ప్రతి ప్రతిషించారని ప్రసిద్ధి. క్రీ.పూ. 2వ శతాబ్దికి చెందిన సరస్వతీ విగ్రహం ఉత్తర ప్రదేశ్లోని మధుర సమీపంలో ఖజ్జాలీటీలో లభించింది. సముద్ర గుప్తుడు తన సువర్ణ నాణాలపై ఒకవైపు సరస్వతి, మరోవైపు వీణను ముద్రింప చేశాడు. క్రీ.శ. 10వ శతాబ్దంలో ఒడిషాలో వీణాపాణి యైన సరస్వతి విగ్రహం చెక్కబడింది. పాలవంశపు రాజుల నాటివని చెప్పబడే సరస్వతి విగ్రహం పాట్నా,కలకత్తా మ్యూజియంలలో భద్ర పరచబడి ఉన్నాయి. ఖజురాహోలోని పార్వనాథాలయంలో, ఖండరీయ మహా దేవాలయంలో వాగ్దేవి విగ్రహాలున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ లోని ఘంటసాలలో క్రీ.పూ. 2వ శతాబ్దికి చెందినదైన సరస్వతి విగ్రహం లభ్యమైంది. చాళుక్యులు నాటి విగ్రహం సామర్లకోట భీమేశ్వరాలయంలో ఉంది. నిర్మల్ జిల్లా బాసరలో వేద వ్యాసునిచే ప్రతిష్టితమై,నిత్య భక్తజన సందడితో అలరారుతున్న జ్ఞాన సరస్వతి దేవాలయం గోదావరి తీరాన ఉంది. ఒకనాటి కాశ్మీర్, ప్రస్తుతం పాకిస్తాన్ ఆధీనంలోని కాశ్మీర్ భూ భాగంలో ఉన్న శారదా మందిరం అత్యంత ప్రాచీనమైనది. శాండిల్య మహామునికి సరస్వతి సాక్షాత్కారం ఎగువ కిషన్ గంజ్ లోయ ప్రాంతంలో జరిగినట్లు కథనం. ఆదిశంకరులు, రామానుజులు ఇక్కడి దేవతను దర్శనం చేసుకున్నారని చెపుతారు. శృంగేరీలోని ఆది శంకర ప్రతిష్టిత సరస్వతీ మూర్తి ఆలయం, తమిళనాడులోని కూతనూర్ వద్ద మందిరం, రాజస్థాన్ లోని పిలానీలో బిర్లా కుటుంబీకుల నిర్మిత, తంజావూర్, శ్రీరంగం తదితర ప్రాంతాలలో సరస్వతీ దేవి పూజలందు కుంటున్నది. వాగ్దేవి ప్రాణుల నాలుకపై నర్తించే బుద్ధి ప్రదాయిని. దుర్గాదేవి నక్షత్రమ్మైన మూలానక్షత్రం రోజున సరస్వతిగా అలంకరించటం విశేషం. ఏడవరోజు సప్తమి మూల నక్షత్రంరోజు నవరాత్రుల్లో ఒకచేతిలో వీణ మరో చేతిలో పుస్తకంతో కొలువై చదువుల తల్లిగా భాసిల్లే సరస్వతీదేవి అవతారంలో అమ్మవారికి అభిషేకం చేసి, పుస్తక పూజ చేస్తే అమ్మవారి అనుగ్రహం ఉంటుంది. పిల్లలు విద్యా విషయంగా వృద్ధి చెందుతారు. ఈ క్రమంలో ధర్మపురి క్షేత్రంలో చైతన్య భారతి ప్రైవేటు పాఠశాలలో పెండ్యాల చంద్ర శేఖర్ శర్మ, శ్రీధర మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**మహాగౌరీ రూపంలో అమ్మవారి దర్శనం**

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీరామలింగేశ్వ రాయలంలో ప్రతిష్ఠిత శారదామాత సోమ వారం మహాగౌరీ దేవి రూపంలో దర్శన మిచ్చింది. దుర్గామాత అష్టమ శక్తి మహాగౌరీ నామంతో ప్రసిద్ధి. శరీరం గౌరవర్ణ యుక్తయై, శంఖ, చంద్ర, కుంద పుష్పాలతో భాసిల్లే శరీరంతో, కుడిభు జంలో అభయ ముద్ర, కుడికింది చేతిలో త్రిశూలం, ఎడమ పై చేతిలో ఢమరుక, ఎడమ కింది చేతిలో వరద ముద్ర ధారిణియై, శాంత రూపిణియైన దేవి శుభముల ఫల దాయినిగా, అష్టమ దినంనాడు మహా గౌరీని దేవిగా ఆరాధిం చడం సంప్రదాయం. పార్వతి రూపంలో శివుని భర్తగా పొందాలని తపస్సు చేయగా, కఠోర తపస్సు ఫలితంగా ఆమె శరీరం నల్లబడగా, తపస్సుకు సంతు ష్టుడైన పరమ శివుడు గంగాజలంతో ఆమె శరీరాన్ని పరిశుద్ధం చేయగా, ఆమె దేహం విద్యుత్ ప్రభా సమంగా కాంతివంతంగా గౌర వర్ణంలో అలరారిన కారణంగా "మహా గౌరీ" నామాంకితయైనది. నవరాత్రులలో అష్టమి నాడు మహాగౌరీని ఉపాసించడం వల్ల సకల కల్మషాలు మటుమాయమై, పాప, సంతాప, దైన్య, దు:ఖాలు దరి చేరవని భక్తుల విశ్వాసం. ఈనేపథ్యంలో గౌరీ మాతృ ధ్యాన, స్మరణ, పూజ, ఆరాధన వల్ల సకల శుభాలు కలుగుతాయనే విశ్వాసంతో అమ్మవారిని అందుకు అనుగుణంగా అలంకరించి, పూజలు నిర్వ హించగా వేలాది మంది భక్తులు కైమోడ్పులిడి ప్రార్థించారు. రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరైనారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తలు, ఆధ్వర్యంలో, వేదపారాయణ దారులు బొజ్జ రమేష్ శర్మ, సిహెచ్. ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్యులు, అర్చకులు ద్యావళ్ళ విశ్వనాథ శర్మ, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ, ఋత్వికులు నంబి అరుణ్ కుమార్, పాలెపు సందీప్' శర్మ, నారాయణ, భరత్ బలరాం చంద్ర మౌళి, కిష్టయ్య, ద్యావళ్ళ సాయి శర్మ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. సాయంత్రము 6.00 గం.లకు శ్రీ యోగానంద, ఉగ్ర నరసింహులు గరుడ వాహనం"పై గ్రామములోని పురవీధుల లో తిరిగి దేవాలయమనకు తెచ్చారు. సాయంత్రం 6.30 గంటల నుండి 7.30 గంటల వరకు శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి షోడషోపచార పూజతో హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ జరుపబడినవి. దుర్గ గాయత్రి శివాలయంలో సీతా రామశర్మ, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో బొర్ర శంకర్ శర్మ ఆచార్యత్వంలో పూజలు జరిపారు. టిటిడి కళ్యాణ మండపంలో , నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో, బాల కృష్ణా, నటరాజ్ పెండ్యాల రాజేశ్, జనమంచి వంశీకృష్ణ, నారంభట్ల ప్రశాంత్ శర్మ పూజాదులు నిర్వహించారు.

# సద్దుల బతుకమ్మకు విస్తృత ఏర్పాట్లు

**రామ కిష్టయ్య సంగన భట్ల**

సుప్రసిద్ధ గోదావరి తీరస్థ పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో బతుకమ్మ పండుగ ముగింపు కార్యక్రమమైన సద్దుల బతుకమ్మ వేడు కలు మంగళవారం జరుగ నున్నందున గోదావరి తీరాన విస్తృత ఏర్పాట్లు గావిస్తున్నారు. ధర్మపురి క్షేత్రంలో అపురూప సోదరీమణులైన జేష్టాదేవి, లక్ష్మీదేవిలను కొలుస్తూ, బొడ్డెమ్మ, బతుకమ్మ పండుగలను భక్తి శ్రద్ధలతో, పిల్లా పాపలతో కలిసి మహిళలు జంట పండుగలుగా పక్షం రోజుల తేడాతో నిర్వహించడం ఈ సనాతన క్షేత్రంలో అనాదిగా ఆచరిస్తున్న సనాతన సాంప్రదాయం. భాద్రపద అమావాస్యతో ప్రారంభించి మహర్నవమితో ముగించబడే బతుకమ్మ పండుగలో ప్రతిరోజు వివిధ పిండి వంటలను ఆరగించడం చేత అనారోగ్యంపాలు



కాకుండా ఉండేందుకు సనాత ఆచారం ప్రకారం అర్రెమి పేరుతో సోమ వారం సెలవు తీసుకున్నారు. లభ్యమవుతున్న రుతూద్భవ నానావిధ పుష్పాలైన బంతి, గన్నేరు, కట్ల, గోరింట, గుమ్మడి తదితరాలతో పసుపు గౌరమ్మ దేవతా విగ్రహాన్ని పళ్ళెములలో అందంగా, ఆకర్షణీయంగా సద్దుల బతుకమ్మలను పేర్చేందుకు ఉద్యుక్తుల వుతున్నారు. నూతన వస్త్రధారులై సాయంత్రం వేళలో బృందాలుగా ఒకరికి మించి మరొక వాడలు బాజా భజంత్రీలతో డప్పుల చప్పుళ్ళతో, మంగళ వాయిద్యాలతో, పోటీలు పడి బతుకమ్మలు ఆకర్షణీయంగా శ్రమకోర్చి పేర్చి ఊరే గింపులతో నదీ తీరానికి వెళుతారు. మధ్యలో బతుకమ్మలను ఉంచి వృత్తాకారంలో ఆడుతూ, పాడుతూ లయబద్ధంగా అడుగులేస్తూ పదానికి పదం కలు పుతూ శాస్త్రీయంగా నృత్యం చేస్తారు. వెంట తెచ్చుకున్న నివేదనలను ముందుగా నైవేద్యం పెట్టి బతుకమ్మలను నదీ నీటిలో నిమజ్జనం గావిస్తారు. అనంతరం వంటకాలను తోటివారికి పంచుతూ, పిల్లలతో ఒకే స్థలంలో కూర్చుండి ముత్తయిదులు సామూహి కంగా ఆరగిస్తారు. సాయంత్రమంతా ఆహ్లాదకర వాతావరణంలో గడిపి చీకటి పడ్డాక ఇళ్ళకు చేరుకుంటారు. ఈసంవత్సరం బతుకమ్మ లకు వీడ్కోలు పలుకుతూ, సర్వ జనులను చల్లగా చూడాలని ప్రార్థిస్తారు. కుల, మత, వర్గ, పేద, ధనిక భేదాలు లేకుండా, సమిష్టిగా, సామూహికంగా ప్రకృతి ఆరాధనలో భాగంగా జరుపుకునే చద్దుల బతుకమ్మ కోసం నూతనోత్సా హాన్నీ, సోదర భావాన్ని,అలౌకిక ఆనందాన్ని అన్నింటినీ మించి సామూ హిక భాగస్వా మ్యాన్ని పెంపొందించ కునేందుకు ఉద్యుక్తులవుతున్నారు.

## సద్దుల బతుకమ్మ వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామాపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటి కోండాపుర్,వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, ఎర్రపుర్,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో బతుకమ్మ పండగ సంబరాలు కోనసాగుతున్నయి. ఎనిదవ రోజు సద్దుల బతుకమ్మ ను అడి మహిళలు, చిన్నారులు బతుకమ్మ కు హరతులు ఇచ్చి ప్రత్యేక పులతో అలంకరణ చేసి నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో అయాగ్రామల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణం కోసం చండీయాగం

**-సరస్వతి మాతగా దర్శనం ఇచ్చిన అమ్మవారు**
**-మండపంలో సామూహిక అక్షరాభ్యాసం**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని



వేములకుర్తి గ్రామంలో దేవి శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా బజరంగ్దళ్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో సోమవారం భక్తులకు అమ్మవారు సరస్వతిమాతగా దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా భవాని దీక్ష పరులు ,భక్తులు అమ్మవారికి వివిధ రకాల అలంకరణ చేసి అర్చకుల సహకారంతో పంచామృత అభిషేకాలు, అష్టోత్తరాలు తదితర పూజా కార్యక్రమా లను అర్చకులు కప్పగంటి మహేష్ శర్మ నిర్వహించారు.పంచహారతులు, నక్షత్ర హారతులను భక్తులు స్వీకరించారు. మండపంలో లోక కల్యాణం కోసం చండి యాగం జరిగింది. అనతరం చిన్నారులకు సాముహిక అక్షరాభ్యాసం జరిగింది.ఆర్మూర్ పిపి గుడ్ల రామకృష్ణ దంపతుల సమేతంగా యజ్ఞంలో పాల్గొన్నారు.అమ్మవారి మండపంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో బజరంగ్ ధళ్ సేన అధ్యక్షుడు సున్నం రాజేష్,ఉపాధ్యక్షుడు పుప్పాల మహేష్, కోశాధికారి మగ్గిడి రవి,సలహదారు రెడ్డవేన అజయ్ కుమార్,కార్య నిర్వాహకుడు చాట్ల నిలయ్,సోషల్ మీడియా ఇంచార్జి గోల్లపెల్లి రాజవిక్రంత భవాని దీక్ష స్వాములు,భక్తులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతిదేవిగా కనక దుర్గ అమ్మవారు



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 29 :** జగిత్యాల పట్టణంలో కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మి దేవాలయ అవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా ఎనిమిదవ రోజు సోమవారం కనక దుర్గ అమ్మవారు సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.గోవిందుల రాధాకృష్ణ,అజయ్ శర్మ వేదపండితులచే విద్యార్థులకు సామూహిక సరస్వతి పూజ అనంతరం సాయంత్రం మహాదేవునికి రుద్రాభిషేకం, బిల్వార్చన నక్షత్ర హారతి, మహిళలు, భవానీ దీక్ష స్వాములతో ,భక్తులతో అమ్మవారు మండపం కిటకిటలాడింది.సప్త హారతులతో  మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగింది.

# హత్య కేసులో నిందితుల అరెస్టు

**-వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘు చందర్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 29 :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో జరిగిన ఈ నెల 27న హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. సోమవారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేచపల్లి గ్రామానికి చెందిన ఎదురుగట్ల సతీష్ తన ఇన్స్టాగ్రామ్‌లో ఓ అమ్మాయి తో ఉన్న ఫోటోను  షేర్ చేశాడని, సదరు అమ్మాయి తన ప్రియురాలు అని పెట్టారని, ఆ అమ్మాయి కుటుంబ సభ్యులైన ఎన్.వినంజీ, ఎన్. శాంత, ఎన్. జల, మరో మైనర్ ఆగ్రహానికి గురై ఈ నెల 27న ఎదురుగట్ల సతీష్




పై కర్రలతో దాడి చేశారని, ఈ దాడిలో ఎదురుగట్ల సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా, నిందితులు అక్కడి నుండి పారిపోయారని తెలిపారు. మృతుని తండ్రి ఎదురుగట్ల రాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సోమవారం నిందితులను పట్టుకున్నామని తెలిపారు. నిందితుల వద్ద నుండి హత్యకు వినియోగించిన కర్రలు, దుస్తులు, ఓ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని తెలిపారు.హత్య కేసును త్వరగా చేధించి నిందితులను పట్టుకున్న  జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, సారంగాపూర్ ఎస్ఐ గీత, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. ఈ సమావేశంలో జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, సారంగాపూర్  ఎస్ఐ గీత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం



**-స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు ప్రజలు గుణపాఠం చెబుతారు**
**-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 29 :**

ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెబుతారని జగిత్యాల జిల్లా బిఆర్ఎఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నేరవేర్చాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటికి పోస్టుకార్డు కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. బిఆర్ఎస్ హాయంలో బతుకమ్మ పండుగకు మహిళలందరికీ మాజీ సీఎం కేసిఆర్ కానుకగా చీరలు అందించారని, కాంగ్రెస్ పార్టీ మహిళలకు రూ.800 విలువగల చీరలు ఇస్తామని ప్రకటించి బతుకమ్మ పండుగ వచ్చిన చీర ఊసే లేదన్నారు. పెన్షన్లను పెంచుతామని ఇప్పటికీ పెంచలేదని, మాజీ సీఎం కేసీఆర్ను తిట్టడమే కాంగ్రెస్ నాయకులు పనిగా పెట్టుకున్నారన్నారు. అనంతరం దావ వసంత సురేష్ మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం లేదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు దేవేందర్ నాయక్, ఆనందారావు, వొల్లెం మల్లేశం, ఆనంద్ రావు, గంగాధర్, తేలు రాజు, సుమన్, మల్లేశం, రమణ, కమలాకర్, సత్యం రావు, కమలాకర్రావు, హరీష్, ఆదిరెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి ఊరేగింపు గోపాల కాలువలు

**-శ్రీ మహాలక్ష్మి ఆలయంలో ఘనంగా చక్రీ భజన**

**-శరన్నవరాత్రుల్లో తొమ్మిది రోజులపాటు నిరంతర భజన**

**-విశేష సంఖ్యలో హాజరవుతున్న భక్తులు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 29 :** శరన్నవరాత్రుల్లో భాగంగా మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా సోమవారం ఘనంగా ఊరేగించారు. వాడవాడల్లో ఉట్టి కట్టి గోపాల కాలువలు కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఊరేగింపు సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. తమ్మిచెరువు కట్టప్రముఖ క్రికెట్ కామెంటటర్లు మహావాది సుధీర్, విజయ్ లు భక్తి పాటలతో డ్యాన్స్ చేస్తూ అందరిని అలరించారు. దేవాలయంలో చక్రీ భజన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు నిరంతరం భజన కార్యక్రమం నిర్వహించడం ఈ ఆలయం యొక్క ఆనవాయితీగా చెప్పుకోవచ్చు. చక్రిభజన కార్యక్రమములో అన్ని వాడలకు చెందిన భజన పరులు రాత్రి 8 గంటల నుండి 11 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంథని పట్టణంలోని అన్ని వాడలకు చెందిన భజన బృందాలు పాలీల వాయిదా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొమ్మిది రోజులపాటు తాళం, గానం ఆపకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఒక సంప్రదాయం. ప్రతి భజన మండలికి రోజు రెండు గంటలు చొప్పున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించు కోవడానికి వేలాదిమంది భక్తులు తరలివస్తున్నారు. ఎంతో విశిష్టత కలిగిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారు భక్తుల పాలిట కొంగు బంగారంగా భక్తుల్లో ఎంతో విశ్వాసం నెలకొంది. నియమ నిష్టలతో అమ్మవారిని దర్శించుకుని కానుకలు సమర్పిస్తే అంతా శుభం జరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అలాగే చివరి రోజున అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధుల గుండా భక్తులు ఆటపాటలతో నిత్యాలతో కోలాటాలతోఊరేగిస్తారు. అనంతరం చక్రి భజన కార్యక్రమం ఆలయంలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తారు.

# రైతు బిడ్డకు నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు

**-టిపిఎస్ కమిషన్ గ్రూప్ 2లో ఎక్సైజ్ ఎస్సైగా సంతోష్ కుమార్ సెలెక్ట్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 29 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబానికి చెందిన మెతుకు రాములు కళావతి దంపతులకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు మెతుకు సంతోష్ కుమార్ చిన్న కుమారుడు మెతుకు సురేష్ కుమార్ లున్నారు. చిన్న కుమారుడు దుబాయ్‌లో అకౌంటెంట్ గా ఉద్యోగం చేస్తుండగా పెద్ద కుమారుడు మెతుకు సంతోష్ కుమార్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2లో ఎక్సైజ్ ఎస్సైగా సెలెక్ట్ అయ్యారు. సంతోష్ కుమార్‌కు ఇది నాలుగవ ప్రభుత్వ ఉద్యోగం మొదటి ఉద్యోగం సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ గా రెండవ ఉద్యోగం ఎక్సైజ్ కానిస్టేబుల్ గా మూడవ ఉద్యోగం గ్రూప్ ఫోర్త్ లో ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో ట్రెజరరీ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం వెలబడిన గ్రూప్2 ఫలితాలలో ఎక్సైజ్ ఎస్సైగా సెలెక్ట్ అయ్యారు దీనికి గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులందరూ బంధు మిత్రులు మరియు అన్నయ్య పిల్లి స్వామి జూనియర్ అసిస్టెంట్ జ్యోతి బా పూలే డిగ్రీ కాలేజ్ ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన మామలు మాజీ సైనికులు బోయిని మహాదేవ్ బోయిని సహదేవ్ ఇంటలిజెన్స్ కానిస్టేబుల్ బోయిని ప్రవీణ్ కుమార్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సిఆర్పిఎఫ్ బోయిని పద్మ, సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహాగౌరీ దుర్గా అలంకరణలో మహాలక్ష్మి

**-నేడు నవరాత్రుల్లో ఎనిమిదవ రోజు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 29 :** దుర్గా దేవి నవరాత్రి మహెూత్సవ భాగంగా దుర్గామాత పలు అవతారాల్లో దర్శనమిచ్చింది. సోమవారం మహాగౌరీ అవతారంలో మాత దర్శనం ఇచ్చింది. కమాన్ పూర్ మండలంలోని కిష్టం పల్లి లో దుర్గామాత గుడి వద్ద హెూమ గుండాన్ని కాల్చారు. అలాగే పలు మండపాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. దుర్గామాతను పూర్తి స్థాయిలో అలంకరించారు. మహాగౌరీ దుర్గా నవదుర్గల అలంకారాల్లో 8 వ రోజు అవతారం. నవరాత్రులలో ఎనిమిదవ రోజైన ఆశ్వీయుజ శుద్ధ అష్టమి నాడు ఈ అమ్మవారిని పూజిస్తారు. హిందూ పురాణాల ప్రకారం తనను పూజించే భక్తుల అన్ని కోరికలనూ ఈ అమ్మవారు తీరుస్తుంది. జీవితంలోని కష్టాలన్నిటినీ ఈ అమ్మవారి ఉపాసన ద్వారా దూరం చేసుకోవచ్చు అని భక్తుల విశ్వాసం. మహాగౌరీదేవి నాలుగు చేతులుతో ఉంటుంది. కుడిచేయి అభయముద్రలో ఉండగా, కింది కుడి చేతిలో త్రిశూలం ఉంటుంది. కింది ఎడమ చేతిలో ఢమరుకం కలిగి ఉంటుంది. మహాగౌరి అనే పేరు గొప్ప తెలుపు అని అర్థం. దుర్గాదేవి తెలుపు రంగులో, చాలా అందంగా ఉంటుంది. పార్వతీదేవి తన భర్తగా శివుడిని పొందడం కోసం నారదుడు ఇచ్చిన సలహాతో తపస్సు చేయటానికి పూనుకుంది. కాబట్టి , ఆమె రాజ భవనాన్ని , అన్ని సౌకర్యాలను విడిచి అడవికి వెళ్ళి తపస్సు చేయడం ప్రారంభించింది. ఆమె ఎండ చలి, వర్షం, కరువు, భయంకరమైన తుఫానులను కూడా లెక్కచేకుండా చాలా సంవత్సరాలు కఠిన తపస్సు కొనసాగింది. దాంతో పార్వతి శరీరం దుమ్ము , ధూళి , నేల , చెట్ల ఆకులతో నిండిపోయింది. అప్పుడు ఆమె తన శరీరంపై నల్లటి చర్మాన్ని ఏర్పాటు చేసుకుంది. చివరికి , శివుడు ఆమెముందు ప్రత్యక్షమై , ఆమెను వివాహం చేసుకుంటానని మాట ఇచ్చాడు. అతను తన ముడి వేసిన జుట్టు నుండి వెలువడే గంగా నది పవిత్ర జలాల ద్వారా ఆమెను తడిపాడు. గంగ పవిత్రమైన జలాలు పార్వతికి అంటుకున్న మురికిని కడిగివేయడంతో ఆమె మహిమాన్విత మైన తెల్లని రంగులోకి మారింది. ఆ విధంగా తెల్లని రంగును సంపాదించడం ద్వారా పార్వతిని మహాగౌరి అని పిలుస్తారు. తల్లి గౌరీ దేవి , శక్తి , మాతృదేవత , దుర్గా , పార్వతి , కాళీ అని అనేక రూపాల్లో కనిపిస్తుంది. ఆమె పవిత్రమైనది,తెలివైనది. చెడు పనులను చేసేవారిని శిక్షించి , మంచి వ్యక్తులను రక్షిస్తుంది. తల్లి గౌరీ మోక్షాన్ని ఇవ్వడం ద్వారా పునర్జన్మ భయాన్ని తొలగిస్తుంది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**-కరెంట్ షాక్‌తో రెండు చేతులు కాళ్ళు కోల్పోయిన పేయింటర్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 29 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన పెయింటర్ కార్మికుడు అంగూరి ఇషాక్ (సాగర్) నెల రోజుల క్రితం కరెంటు షాక్ తో ప్రమాదానికి గురయ్యాడు. గాయపడిన అతన్ని చికిత్స కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రి ఆ తర్వాత కరీంనగర్లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కరెంటు షాక్ ప్రమాదానికి గురైన ఆయన రెండు చేతులను కోల్పోయాడు, రెండు కాళ్ళ వేళ్ళు తొలగించారు ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. రేక్కాడితే గానీ డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి పెయింటర్‌గా పని చేసే ఇషాక్ పెద్ద దిక్కు ప్రస్తుతం చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు,ఆయన కోలుకున్నప్పటికీ కుటుంబాన్ని పోషించే స్థితిలో లేడు,అతనికి తల్లిదండ్రులు భార్య మేరీ ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి అప్పులు తీర్చడానికి ఆయన కోలు కోడానికి దాతల సహాయం కోసం దిక్కులు చూస్తున్నారు. కాగా కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు,వివిధ ఆస్పత్రులు తిప్పడం వల్ల సుమారు 7లక్షల రూపాయల వరకు ఈ నిరుపేద కుటుంబం అప్పుల పాలయింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వెళ్లి అతని తండ్రి అబ్రహంకు 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తో మాట్లాడి హాస్పిటల్ యజమాన్యంతో మాట్లాడి బిల్లు తగ్గించేటట్లు చూస్తామని వారికి హామీ ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్‌బాయ్ దృష్టికి తీసుకపోగా ఆయన అప్పటి కలెక్టర్ సందీప్ కుమార్‌ఝాకు అయనా వివరించగా ఆర్థిక సాయం అందజేయడానికి జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అట్టి సహాయంతో ఇషాకును ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేసి ఇంటికి తీసుకురావాలని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. ఈ స్క్రీన్ కు ఫోన్ పే చేయవలసిందిగా కుటుంబ సభ్యులు దాతలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దత్తయ్య గారి పార్థివదేహానికి నివాళులర్పించిన నాయకులు

**చురకలు ప్రతినిధి,హుజురాబాద్ సెప్టెంబర్ 29 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన వేద పండితులు, ప్రముఖ పురోహితులు అవధానుల దత్తాత్రేయ శర్మ (దత్తయ్య గారు) (95) ఆదివారం ఉదయం మృతి చెందారు. దత్తయ్య గారి పార్థివ దేహాన్ని హుస్నాబాద్ మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మీ కాంతారావు దంపతులు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వి సతీష్ కుమార్ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. దత్తయ్య గారి మృతి తీరనిలోటని అన్నారు. ఆయన జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారని సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించేందుకు కృషి చేశారని ప్రశంసించారు. ఆయన మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. తమ కుటుంబానికి దత్తయ్యతో ఎంతో అనుబంధం ఉందని, తమకు అన్ని విషయాల్లో మార్గ నిర్దేశం చేసేవారని, పెద్దవారిగా ప్రోత్సహించేవారని, ఎంత దిగిన వొదిగి ఉండేవారని, ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరించేవారని గుర్తు చేసుకున్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం హరిత

**-శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 29 :** జిల్లా కలెక్టర్‌గా ఎం హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏఓ రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి ఖిల్లా రోప్ వేకు 2.46 కోట్లు మంజూరి

## -పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 29 :** రామగిరి ఖిల్లా పర్యాటకాభివృద్ధి కోసం రెండు కోట్ల 46 లక్షల రూపాయలు మంజూరైనట్లు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రోప్‌వే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించింది అని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు సాధనలో పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంతో పలు స్థాయిల్లో నిరంతర కృషి చేసి, ప్రతిపాదనలు సమర్పించినట్లు పెద్దపల్లి



ఎంపీ వంశీకృష్ణ తెలిపారు2.46 కోట్లు వ్యయంతో 2.1 కిలోమీటర్ల పొడవైన రోప్‌వే నిర్మాణం చేపడతారు అని తెలిపారు.దీని ద్వారా కోట పాదాల నుండి కొండపై భాగానికి భక్తులు, పర్యాటకులు సులభంగా,సురక్షితంగా చేరుకోగలరు. అదనంగా,రామగిరి పరిసరాల్లో పర్యాటక అభివృద్ధికి మరో 2.5 కోట్లు కేటాయించబడ్డాయి అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీ గడ్డం మాట్లాడుతూ"ఇది చాలా కాలంగా సాగుతున్న పోరాటం. రామగిరి చారిత్రక,ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరిస్తూ మౌలిక సదుపాయాల అవసరాన్ని పదేపదే ప్రతిపాదించాను.ఇప్పుడు ఆ కృషి ఫలించింది.రోప్‌వే వల్ల భక్తులు, పర్యాటకులకు సౌలభ్యం కలుగుతుంది. అదనంగా స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు, చిన్న వ్యాపారాలకు ఆదాయం వస్తుంది. రామగిరి అభివృద్ధి దిశగా ఇది ఒక కొత్త అధ్యాయం." అని అన్నారు.ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే రామగిరి ఖిల్లా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటమే కాకుండా, ప్రముఖ పర్యాటక కేంద్రంగా వెలుగొందనుంది పర్యాటకులకు ఇది ఆహ్లాదకరంగా మారుతుందని స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లాలోని రామగిరి కిలాను పర్యాటక కేంద్రం తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తేవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

## -కలెక్టర్ పమేలా సత్పతి

**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 29 :** ఆధునిక జీవితంలో ఒత్తిడి, ఆందోళన, వ్యాధులు పెరిగాయని.. ప్రతి ఒక్కరూ రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ హృదయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆస్పత్రిలో నగరంలోని రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేసి



ఈసీజీ, 2డి ఏకో, స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. గుండె జబ్బుల బారిన పడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. కార్డియాక్ అరెస్టులపై, సీపీఆర్ చేయడంపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోజు 40 నిమిషాల పాటు వ్యాయామం లేదా నడక అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గుండె పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు 140 మందికి పరీక్షలు చేసినట్లు వైద్యులు తెలిపారు.శిబిరం ఏర్పాటు చేసినందుకు రెనె హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటె డెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవోలు నవీన, సుధాకర్ , వైద్యులు ఉదయ్ ఆదిత్య, రెనె హాస్పిటల్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్చరీ ఛాంపియన్ చికిత

# మహిళలందరికి రోల్ మోడల్




## -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 29 :** కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ లో భాగంగా (అండర్-21 విభాగం) ఫైనల్ మ్యాచ్ లో కొరియాకు చెందిన పార్క్ యెరిన్ పై గెలుపొంది వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచి భారతదేశ ఖ్యాతిని చాటుతూ తెలంగాణ కీర్తి పతాకం ఎగరేసిన పెద్దపల్లికి చెందిన తానపర్తి చికిత బీజేపీ టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో నికిత ప్రదర్శించిన ప్రతిభను ఎమ్మెల్సీ మల్క కొమురయ్యకు వివరించారు. ఆర్చరీ పోటీల్లో నిఖిత అసాధారణమైన ప్రతిభ,విశ్వాసంతో విజయం సాధించి ప్రపంచ ఛాంపియన్ గా నిలిచి దేశానికి, తెలంగాణకు గర్వకారణంగా నిలిచారని ఎమ్మెల్సీ ప్రశంసించారు.చికిత సాధించిన ఈ విజయం మహిళల ఆత్మవిశ్వాసం, కృషి,పట్టుదలకు నిదర్శనమన్నారు.ఈ విజయం కేవలం చికిత ఒక్కరిదే కాదు,ఇది దేశం గర్వించదగ్గ విషయం అని కొని యాడుతూ చికితకు ఎమ్మెల్సీ మల్క కొమురయ్య లక్ష రూపాయలను ఆర్థికసాయం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆడబిడ్డ క్రీడల్లో రాణించడానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ చికితలోని ప్రతిభను వెలికితీయడానికి తోడ్పడిన ఆమె తల్లిదండ్రులను ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అభినందించారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



## -గ్రామాలు వాడలన్నీ పూలవనాలుగా మారాయి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 29 :** మహిళలు, యువతులు, చిన్నారుల ఉయ్యాల పాటలతో మండల వ్యాప్తంగా సందడి నెలకొంది. ఎంగిలిపూల తో మొదలైన బతుకమ్మ సంబురాలు..సద్దుల బతుకమ్మతో ముగిశాయి.పూలనే పూజించే పండుగలో ఆడపడుచులు..చిన్నా పెద్ద తేడా లేకుండా పాల్గొన్నారు. గునుగు,తంగేడు,తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను సాయంత్రం గ్రామ, వార్డు కూడళ్లలోకి తీసుకొచ్చి ఉయ్యాల పాటలు పాడారు. పాటకు తగ్గట్లుగా చప్పట్లు కొడుతూ ఆటలాడారు. బతుకమ్మలతో శోభాయాత్ర సాగింది.బతుకమ్మలతో పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి ఆటలాడారు. చివరకు బతుకమ్మలను చెరువులల్లో పాటు బతుకమ్మ ఘాట్లలో నిమజ్జనం చేసి వెళ్లిరా గౌరమ్మను సాగనంపారు. ఆ తర్వాత మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. పలు గ్రామాలలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలలో కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిదులు మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు. మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఘన స్వాగతం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 29 :** ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి కి రామగుండం రైల్వేస్టేషన్లో ఘన స్వాగతం పలికారు.ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ప్రిన్సిపల్ సెక్రటరీ మధ్యప్రదేశ్ భోపాల్ నుండి తన స్వగ్రామమైన బసంత్ నగర్ కు కుటుంబ సమేతంగా విచ్చేసిన సందర్భంగా ఈ రామగుండం రైల్వేస్టేషన్ లో ఆలయ ఫౌండేషన్ మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. సోమవారం నుండి నుండి 2వ తేదీ వరకు బసంత నగర్ లో తన స్వగృహం లో సద్దుల బతుకమ్మ మరియు దసరా వేడుకలను తన కుటుంబ సభ్యులతో పాటు వారి చిన్ననాటి స్నేహితులతో జరుపుకొనున్నారు.ఈ కార్యక్రమం లో ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈఓ మిట్టపల్లి రాజేంద్ర కుమార్, కొంకటి లక్ష్మణ్, నరహరి రావు, పానుగంటి రాజలింగం, మంథెన రాజేష్, రామంచ తిరుపతి, ఈర్ల శ్రీనివాస్, కొలుగురి వెంకటేష్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## -అధికార ప్రతినిధి బి.సుదర్శనం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 29 :** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఐఆర్ఎస్, ఆదేశాల మేరకు హైదరాబాద్ కు చెందిన ఒమేగా హాస్పిటల్ ఆధ్వర్యంలో సింగరేణి ఏరియా హాస్పిటల్ గోదారిఖని నందు అక్టోబర్-5 (ఆదివారం) రోజున సూపర్ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు ఉన్న మాజీ ఉద్యోగులకు, ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ప్రధానమైన, అత్యున్నతమైన వైద్య బృందం కార్డియాలజిస్ట్, న్యూరాలజిస్ట్, నెఫ్రాలాజిస్ట్, యూరోలాజిస్ట్ డాక్టర్ లు హాజరవుతున్నారని, సెప్టెంబర్ - 29 తేది నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని, రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు మాత్రమే సూపర్ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరానికి అనుమతించబడతారని, అధికారులకు ఉచిత వైద్య శిబిరం రోజు మధ్యాహ్నం3:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఓ.పి.చూడబనునని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజాహిత కార్యక్రమాల్లో ఛత్రపతి సభ్యులు ముందు ఉండాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 29 :** ప్రజాహిత కార్యక్రమాల్లో చత్రపతి శివాజీ యూత్ సభ్యులు ముందుండాలి అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు అన్నారు.కమన్ పూర్ ఛత్రపతి యువ సేన అధ్యక్షులు జంగేపల్లి సతీష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంకాంగ్రెస్ సినియర్ నాయకులు ఇనుగంటి రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టి వాటిని ఘనవిజయం చేస్తున్నారని అన్నారు. అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఇంత ఘనంగా నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సినియర్ నాయకులు. పిన్ రెడ్డి కిషన్ రెడ్డి గడప కిష్టా మూర్తి మెరుగు కుమార్ మేడగొని విజయ్ మరియు ఛత్రపతి యువ సేన నాయకులు. జంగపల్లి చిన్న రవి పెద్ద రవి మల్యాల శేఖర్ కొమ్ము శ్రీను జంగపల్లి తిరుపతి మల్యాల మహేష్ కొత్తపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గర్రెపల్లి చెరువును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషి

**-శివుడి విగ్రహం మరియు బతుకమ్మ ఘాటు ప్రారంభం**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 29 :** పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని చెరువు వద్ద ఏర్పాటు చేసిన పరమశివుని విగ్రహ ప్రతిష్ఠాపన చేసి అనంతరం బతుకమ్మ ఘాటును గ్రామ ప్రజలతో మరియు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..దాదాపు 16 లక్షల రూపాయలతో గర్రెపల్లి చెరువు వద్ద నిర్మించిన విగ్రహాలు ఆహ్లాదాన్ని అందించే విధంగా ఉన్నాయన్నారు. గ్రామంలో చక్కటి వాతావరణాన్ని నెలకొల్పి ప్రజలు సాయంకాలం వేళలో ఆనందంగా గడిపేందుకు గ్రామంలో ఉన్న ప్రకృతిని అందంగా మలిచి ప్రజలకు చేరువలోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన వారిని అభినందించారు. కన్నా రమేష్ గౌడ్ గ్రామంలో చెరువులో శివుడి విగ్రహాన్ని అలాగే బతుకమ్మ ఘాటును ఏర్పాటు చేసేందుకు దాతల సహకారంతో ముందుకు వచ్చి అకుంఠిత దీక్షతో విగ్రహాలను పూర్తి చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. గర్రెపల్లి లో అతిపెద్ద చెరువు ఉండడం దీని ద్వారా కింది గ్రామాలకు ప్రాణ దారగా ఈ నీరు ఉపయోగ పడుతుందని రైతుల పొలాలకు ఈ నీరును వినియోగించి పంటలు పండిస్తున్నారని అన్నారు. పైనుండి వచ్చిన నీరు చెరువులో చేరి నిండుకుండలా ఎప్పుడు కళకళలాడుతుందని అన్నారు. ఇక్కడి ప్రజలకే కాకుండామండల ప్రజలకుఈ ప్రాంతం చక్కటి టూరిజంలా ఉపయోగపడుతుందని అన్నారు. రానున్న రోజులలో మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. విగ్రహల నిర్మాణానికి సహకరించిన ఊరు పెద్దలు దాతలను ఎమ్మెల్యే సన్మానించారు. సమిండ్ల కిషన్ రావు దంపతులు, అమీర్ శెట్టి రాధాకృష్ణ దంపతుల తో పాటు రెండు లక్షల 50 వేల రూపాయలు విగ్రహాల నిర్మాణానికి అందించిన జూపల్లి తిరుమల రావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి మాత అవతారంలో

# భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ దుర్గా మాతా

**-అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 29 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి పురాతన ఆలయం ఎదుట శ్రీ దుర్గా భవాని సేవ సమితి వారు 5వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా మాత శుక్రవారం శ్రీ సరస్వతి మాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ సరస్వతి అవతారం సందర్భంగా 200 మంది మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు, ప్రత్యేక పూజా కార్యక్రమంలో నలుగురు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పురోహితులు శ్రీ వేణుగోపాల చార్యులు శ్రీ నవీన్ చార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. శ్రీ దుర్గా మాత మంటపంలో నిర్వహించిన అక్షరభ్యాసంలో సుమారు 200 మంది చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు చెందిన నాయకులు శ్రీ దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా భవాని సేవా సమితి సభ్యులు శ్రీ దుర్గా మాత దీక్ష పరులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ వేడుకల్లో

# ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 29 :** వీణవంక మండల కేంద్రంతో పాటు మామిడాలపల్లి, రెడ్డిపల్లి పలు గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సందర్భంగా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఆసక్తిగా తిలకించి,మహిళలతో కలిసి బతుకమ్మను ఆడారు. తెలంగాణలో అతి పెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు. కాంగ్రెస్ నాయకుడు గట్టయ్య చెందిన నూతన ట్రాక్టర్ ను ప్రారంభించారు.వీరి వెంట చింతల శ్యాంసుందర్ రెడ్డి, హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ చిన్నాల శ్రీకాంత్ యాదవ్, అనిల్ రెడ్డి, సదయ్య,వెంకన్న, అజయ్, ఎండి రజాక్, కార్యకర్త తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ వేడుకలలో

# ఎమ్మెల్యే విజయ రమణారావు దంపతులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 29 :** పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామనారావు దంపతులు సోమవారం సభ్యుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. తీరొక్క పూలతో అలంకరణ చేసి తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులందరూ అట్టహాసంగా జరుపుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా ఎలిగేడు మండలంలోని వారి స్వగ్రామమైన శివపల్లి నివాసంలో బతుకమ్మను ఎత్తుకొని వేడుకలను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మరియు వారి సతీమణి పావని అలాగే గౌరవ ఎమ్మెల్యే తనయుడు గోపికృష్ణ రావు పాల్గొన్నారు.

# గ్రామాలలో వెంకటేశ్వర స్వామి పల్లకిసేవ




**చురకలు ప్రతినిధి ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్,తిమ్మపుర్, యామాపుర్, వేములకుర్తి, వర్షకోండ,ఇబ్రహింపట్నం గ్రామాలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా విజయదశమి కి ముందు వెంకటేశ్వర స్వామి పల్లకి(శావ)సేవ గ్రామాల్లో కొనసాగుతుంది. సోమవారం ఆయా గ్రామాలకు చెందిన దేవాలయ కమిటీ సభ్యులు స్వామివారిని ప్రత్యేక పల్లకీలో అర్చకుల వేదమంత్రాలు చరణ మధ్య స్వామివారిని హంస వాహనం పైన మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి మంగళహారతులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి వరకు వేడుకలు జరగన్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కల తొలగింపు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 29 :** కమాన్ పూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. జూలపల్లి నుండి ఆదర్శనగర్ కు వెళ్లే దారిలో రోడ్డుకిరువైపులా ముళ్ళపదలతో పాటు పిచ్చి మొక్కలు వర్షాకాలంలో విపరీతంగా పెరిగిపోయాయి. దీంతోపాటు ఆదర్శనగర్ ఇళ్ల సందుల్లో సైతం పిచ్చి మొగ్గలు చాలా వరకు పెరిగిపోయాయి. దీంతో పాములు స్వైర విహారం చేయడంతో ప్రజలు రాజ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు దీంతో ఆయన బ్లేడ్ ట్రాక్టర్ ను పెట్టించి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపజేశారు. పిచ్చి మొక్కలు తొలగించడంతో ఆదర్శనగర్ వాసులు ధన్యవాదాలు తెలిపారు. రాజ్ కుమార్ తో పాటు చొప్పరీ సంతోష్ వెంకటి అజ్జు ,రవి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి మాజీ ఎంపిపి సస్పెండ్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 29 :** జగిత్యాల రూరల్ మండల మాజీ ఎంపిపి పాలేపు రాజేంద్రప్రసాద్ ను బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ సోమవారం జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఓ ప్రకటన పేర్కొన్నారు. గత కొంతకాలంగా పాలేపు రాజేంద్రప్రసాద్ పార్టీ వ్యతిరే ఒక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

**టికెట్ అడిగితే సస్పెండ్ చేస్తారా...?**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి జడ్పిటిసిగా అవకాశం కల్పించాలని జిల్లా అధ్యక్షుడు, మాజీ జడ్పి చైర్పర్సన్లను కోరేందుకు వస్తే తనను అవమానపర్చి పార్టీ కార్యాలయం నుండి బయటకు పంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గత 23 ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్నానని, బిఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ కల్గిన నాయకుడిగా, రూరల్ మండల ఎంపిపిగా పని చేశానని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా పార్టీలోనే ఉండి పని చేస్తానని, ఈ విషయాన్ని పార్టీ అధినేత కేసిఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.

